17వ వసంతంలోకి

# సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

బుధవారం 13 డిసెంబర్ 2023 | పేజీలు : 8


## రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతీ హోలీకేరిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయంల కలిసి పుష్పగుచ్చం అందజేసి షాద్‌నగర్‌లో డబుల్ బెడ రూంల కేటాయింపుల్లో అవకతవకలు జరిగినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో అధికారపార్టీ నేతలు తమ అనుచరులకు డబుల్ బెడ్‌రూంలను కేటాయించారన్నారు. నిరుపేదలకు లబ్ధి చేకూరాలని తమ ఆకాంక్ష అని, కానీ బీఆర్ఎస్ నేతలు తమ పార్టీ కార్యకర్తలకు కట్టబెట్టారన్నారు. ప్రజలకు పారదర్శకమైన ప్రభుత్వ సేవలు అందించాల్సిన అవసరముందని, గత ప్రభుత్వం మాదిరి కాకుండా కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. డబుల్ బెడ్‌రూంల కేటాయింపుల విషయమై తాము గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, ఈ విషయమై ఉన్నతాధికారులు పునరాలోచించాలన్నారు. కాంగ్రెస్ పాలనలో పూర్తిస్వేచ్ఛ ఉంటుందని, కింది స్థాయి అధికారులు సైతం స్వేచ్ఛగా పని చేసేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని కోరారు.

### శీతాకాల విడిదికి హైదరాబాద్ రానున్న

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

**-అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి - ఏర్పాట్లపై సమిక్షలో జిల్లా కలెక్టర్ గౌతం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికై ఈనెల 18, న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయా శాఖల అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో డిసిపి శబరీష్ , అదనపు కలెక్టర్ విజయందర్ రెడ్డి లతో కలిసి జిల్లాలోని ఆయా శాఖల అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముందస్తు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... ఈనెల 18న, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికి హైదరాబాద్ కి రానున్నారని తెలిపారు. రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జిల్లాలోని హకీంపేట ఎయిర్పోర్టుకు ముందుగా చేరుకొంటారని అక్కడ నుంచి బొల్లారంకు రోడ్డు మార్గం ద్వారా వెళ్తారని కలెక్టర్ అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో హకీంపేట ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి శీతాకాల విడిదికి వస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే తిరిగి వెళ్ళే వరకు అప్రమత్తంగా ఉండాలని సమీక్ష సమావేశంలో కలెక్టర్ గౌతమ్, అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో డిసిపి శబరీష్ , జిల్లా అదనపు కలెక్టర్ విజయందర్ రెడ్డి, తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీవోలు రాజేష్ కుమార్ శ్యామ్ ప్రకాశ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఓపెన్ జిమ్‌లు

**▸▸ నిర్వహణ కరవై పాడైపోతున్న పరికరాలు ▸▸ దృష్టి సారించాలని కోరుతున్న ప్రజలు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా ఓపెన్‌జిమ్‌లు మారిపోతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా పోతుండటంతో పరికరాలు కాస్త ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. ప్రజల కోసం ప్రజల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు కాస్త నిర్వాహణ లేక ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. కార్పోరేషన్ పరిధిలోని ఐదవ వార్డు కపిలానగర్‌లో ఓపెన్ జిమ్‌లో పరికరాలు పూర్తిగా నిరుపయోగంగా మారాయంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఈ విషయంపై ఎన్ని కథనాలు ప్రచురితమైన యంత్రాంగం మాత్రం స్పందించకుండా చోద్యం చూస్తున్నారంటూ స్థానికులు మండిపడుతున్నారు. కార్పోరేషన్‌లో అభివృద్ధి దూసుకుపోతుందని చెప్పుకునే అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఈ సమస్య మాత్రం పట్టకపోవడం బాధకరమని ప్రజలు తెలుపుతున్నారు. నిర్వాహణ చేయలేని వారు ఎందుకు ఏర్పాటు చేశారని స్థానికులు విమర్శిస్తున్నారు. లక్షల రూపాయల నిధులతో ఓపెన్ జిమ్‌లను ప్రారంభించిన కార్పోరేషన్ అధికారులు వాటి నిర్వాహణను గాలికి వదిలేశార ంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అధికారుల, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్లనే పరికరాలు పూర్తిగా నిరుపయోగంగా మారుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు కళ్లు తెరిచి ఓపెన్ జిమ్‌లపై దృష్టి సారించాలని, లేదంటే ప్రజాధనం వృధా కావడం ఖాయమని ప్రజలు తెలుపుతున్నారు.

# మన ఎమ్మెల్యే జీతం ఎంతో తెలుసా.?

**▸▸ ఎమ్మెల్యే జీతం...2.50 లక్షలు ▸▸ ఏటా రూ. 5 కోట్లు..**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 12):అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికలు ముగి శాయి.. రాజేం ద్రనగర్ శాసన సభ్యులు గాటి. ప్రకాష్ గౌడ్ గెలిచారు.. అసెంబ్లీ సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు.. అధికార పక్ష ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోని ఎల్లా హోటల్‌లో శిక్షణ పొం దారు. మరి వారిని గెలిపించిన ఓటర్లలో తమ ఎమ్మెల్యే జీతం, విధులు , బాధ్యతలు ఏమిటో తెలుసుకోవాలని ఆసక్తి ఉంటుంది. మిగతా 2లో




### త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహనకు

# అధికారులు సిద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నాలుగు నియోజకవర్గాలలో శాసనసభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించిన అధికారులు అందరిని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అభినందనలు తెలిపారు. మునుముందు గ్రామ పంచాయతీ, యంపి, మున్సిపల్ ఎన్నికలను నిర్వహించవలసి ఉన్నందున ఇదే స్ఫూర్తితో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులను నిర్వహించాలని ఆకాంక్షించారు. గత రెండున్నర నెలలు ఎన్నికల విధులలో నిమగ్నమై ఉన్నందున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించలేక పోయామని, ఇప్పుడు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీవోలు, ఏపీఓలు, ఏపిఎం లతో నర్సరీల నిర్వహణ, పారిశుద్ధ్యం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ఈరోజు నుండి వారం రోజుల పాటు ప్రత్యేక కార్యచరణ చేపట్టి గ్రామాలలో పారిశుద్ధ్య పనులు, రోడ్ల పైన, రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం తొలగించాలన్నారు. అన్ని మండలాలలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ వార్డులలో మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలన్నారు. అదే విధంగా అన్ని ఆవాసాలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా త్రాగు నీటిని సరఫరా చేయాలని, వీధి దీపాలు వెలిగే విధంగా పూర్తి బాధ్యతతో పనులు చేపట్టాలన్నారు. హరితహారంలో భాగంగా నిర్వహిస్తున్న నర్సరీలన్నీ బాగుండాలని, అన్ని నర్సరీలలో కేటాయించిన లక్ష్యానికి మూడింతలు ఎక్కువ మొత్తంలో మొక్కలు పెంచాలన్నారు. హరితహారంలో ఉపయోగపడే మంచి మొక్కలను పద్ధతి ప్రకారంగా పెంచాలని సూచించారు. వర్షాకాలంలో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించేందుకు, పిచ్చి మొక్కలను తొలగించి సాసరింగ్ చేసి నీరు పోయాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలతో గడ్డి, పిచ్చి మొక్కలను 15 రోజులలో తొలగించాలని ఆదేశించారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. వీధి వ్యాపారులకు లక్ష్యం మేరకు రుణాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని మెప్మా అధికారిని ఆదేశించారు. ఆఫీసు సమయంలో నిర్లక్ష్యం వహించకుండా పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి అటెండెన్స్ యాప్ ను పక్కాగా అమలు చేయాలని అన్నారు. జిల్లా అధికారులందరూ ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, క్రింది స్థాయి సిబ్బందితో కూడా పనులు చేయించుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఎంతమంది సిబ్బంది విధులకు హాజరవుతున్నారు, ఎంతమంది గైర్ హాజరైనారు అటెండెన్స్ యాప్ ద్వారా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డి ఆర్ డి ఓ కృష్ణన్, డిప్యూటీ సీఈఓ సుభాషిని, డిపిఓ తరుణ్ కుమార్, మెప్మా పిడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులలో ఘనంగా కార్తీకమాస ముగింపు పూజలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): కార్తీక మాస ముగింపును పురస్కరించుకొని మంగళవారం మాడ్గుల మండలంలోని హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలరోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో నోములు, వ్రతాలు ఆచరించిన భక్తులు, మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ వాసవిక్లబ్ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలిశెట్టి సురేష్‌గుప్త, స్థానిక నాయకులు భక్తులు పర్వతాలు, ముఖేష్, లక్ష్మయ్య, నర్సింహ్మా, మంజుల, కిష్టమ్మ, మల్లోజు యాదమ్మ, జంగమ్మ, యాదమ్మ, ఇంద్రమ్మ, అలివేలు, వెంకటమ్మ అయ్యప్ప మాలధారణ భక్తులు మల్లోజు రామస్వామి, మల్లూరు జంగాచారి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కాంగ్రెస్ నాయకుల ఘనసత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డిని మంగళవారం మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించినట్లు ఇర్విన్ గ్రామపంచాయతి మాజీ వార్డుసభ్యులు పగడాల ఉమాపతి తెలిపారు. ఈమేరకు హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ సూధిని శేఖర్‌రెడ్డి, నాయకులు సూధిని వేణురెడ్డి, సామల వెంకటేష్‌గౌడ్ తదితరులు కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా మాడ్గుల మండల అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరడంతో పాటు ఇర్విన్ కొత్త మండల ఏర్పాటుకు ప్రత్యేక చొరవచూపాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందని ఉమాపతి వివరించారు.

## కడ్తాల్‌ను సంపూర్ణ పారిశుద్య గ్రామంగా తీర్చిదిద్దేలా పాలకవర్గం కృషి

– కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీల అభివృద్ధికి అమలుచేస్తున్న ప్రణాళికలతో ముందుకు సాగి కడ్తాల్‌ను సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గసభ్యులంతా కృషిచేస్తున్నట్లు సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ నిర్మూలనతో పాటు అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం గ్రామంచాయతీ సిబ్బంది, పాలకవర్గంతో కలిసి పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతిలో పలు అభివృద్ధి అంశాలపై చర్చించి గ్రామపంచాయతీ సిబ్బందికి సబ్బులు, ఇతర సరుకులను సర్పంచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, మల్లయ్య, భిక్షపతి, సువర్ణ, గణేష్, బుజ్జి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటయ్య గౌడ్, రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# మన ఎమ్మెల్యే జీతం ఎంతో తెలుసా.?

**మొదటిపేజీ తరువాయి...** ఆయా నియోజకవర్గాల్లో అన్ని రకాల అభివృద్ధి పనులు చేయించడం, ప్రజల అవసరాలకు తగినట్లు సంక్షేమ పథకాలు అమలుపరచడం, శాసనసభ వేదికగా నియోజకవర్గ సమస్యలు ప్రస్తావించి నిధులు మంజూరు కోరడం...ఇలా చాలానే ఉంటాయి. ఏటా రూ. 5 కోట్లు..అన్ని రంగాల్లో నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ఏటా నియోజకవర్గ అభివృద్ధి నిధులు(సీడీఎఫ్) కింద ఎమ్మెల్యేకు రూ.5 కోట్లు కేటాయిస్తుంది.వీటిని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి ఖర్చు చేయాలి. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలి. బహుముఖ పాత్ర..ఎమ్మెల్యే...నియోజకవర్గంలోని పౌరుల ఓటింగ్‌తో ఎన్నుకోబడిన ప్రతినిధి.వీరు నియోజకవర్గం తరఫున శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తారు.ఏ విధమైన వివక్షకు తావు లేకుండా ధర్మ ప్రాతిపదికన అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చడం వీరి విధి..శాసన సభా కమిటీల్లో సభ్యులుగా ఉంటారు.నియోజకవర్గ పరిధిలో ఓటరుగా ఉండే మున్సిపాలిటీకి ఎమ్మెల్యే ఎక్స్–అఫీషియో సభ్యుడిగా వ్యవహరిస్తారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు ఉంటుంది. అన్ని అంశాలపై చట్టాలకు రూపకల్పన చేయొచ్చు. బాధ్యతలు బోలెడు..భారత రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్(ఆర్టికల్ 246) ద్వారా నిర్దేశించినట్లుగా రాష్ట్ర జాబితా, ఏకకాలిక జాబితాలోని అన్ని అంశాలపై చట్టాలను రూపకల్పన చేసే అధికారం ఉంటుంది. మరొక ముఖ్యమైన పాత్ర...ఆర్థిక బాధ్యత.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై నియంత్రణ కలిగి ఉండేది శాసనసభ ఒక్కటే. ప్రభుత్వం సమర్పించే బడ్జెట్‌ను ఎమ్మెల్యేలు చర్చించి ఆమోదించాలి.ప్రభుత్వ పథకాలన్నింటినీ సమర్థంగా అమలయ్యే విధంగా పర్యవేక్షించాలి. సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా చూడాలి..ప్రజల అవసరాలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడంతో పాటు పనుల తీరు తెన్నులను పర్యవేక్షించాలి. వివిధ శాఖల పనితీరుపై సమీక్ష జరపాలి.. పౌరుల హక్కులకు రక్షణగా నిలవాలి..వ్యవస్థలను పటిష్ఠం చేయాలి.. నిధులు ఇలా తీసుకురావచ్చు..పట్టణాలకు టీయూఎఫ్ఐడీ నుంచి నిధులు తీసుకొచ్చి ఖర్చు చేసే వీలుంది.సీఎం ప్రత్యేక ఫండ్ నుంచి నిధులు రాబట్టిఉపాధి హామీ పథకం కింద మంజూరయ్యే నిధులతో అభివృద్ధి చేయొచ్చు..మంత్రులు, ఎమ్మెల్సీలను సమన్వయం చేసుకుంటూ..వారికి ఉండే ప్రత్యేక నిధులను సద్వినియోగం చేసుకోవచ్చు..వివిధ మంత్రిత్వ శాఖల నుంచి కేటాయించే నిధులతో అభివృద్ధి కొనసాగించవచ్చు.. జీతభత్యాలు..ఎమ్మెల్యే జీతం ఎంతనేది చాలా మందికి తెలియదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ఎమ్మెల్యేల స్థూల నెలసరి జీతం ఏకంగా 163 శాతం పెరిగింది. ప్రస్తుతం ఒక్కో ఎమ్మెల్యే నెలకు రూ.2.50 లక్షల జీతం అందుకుంటున్నారు.ఇందులో అసలు వేతనం రూ.20 వేలు కాగా నియోజకవర్గ అలవెన్సుల కింద రూ.2.30 లక్షల చెల్లింపు జరుగుతుంది.అసెంబ్లీ సమావేశాలకు హాజరైన రోజులకు రోజువారీ భత్యం రూ.1000 చెల్లిస్తారు. పదవీ కాలం పూర్తయ్యాక మాజీ ఎమ్మెల్యేలకు పింఛన్ వర్తిసుంది.. ముఖ్యమంత్రి వేతనం రూ.4.21 లక్షలు.. శాసన సభాపతి వేతనం రూ.4.11 లక్షలు.. మంత్రులు, చీఫ్ విప్, విప్‌ల వేతనం రూ.4 లక్షలు అన్ని అంశాలపై సమగ్ర అవగాహన..శాసనసభలో ఎమ్మెల్యే వ్యవహరించాల్సిన తీరుకు తోడు క్వశ్చన్ అవర్, జీరో అవర్, ఆల్ అటెన్షన్ మోషన్ అంటే ఏమిటి? అనుబంధ ప్రశ్నలు అడిగే విధానం, అసెంబ్లీ నియమ నిబంధనలతో పాటు అన్ని అంశాలపై ఇటీవల ఎల్లా హోటల్‌లో ప్రొఫెసర్ నాగేశ్వర్, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ చిన్నారెడ్డి ఎమ్మెల్యేలకు సమగ్ర అవగాహన కల్పించారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులే కాదు సీనియర్ సభ్యులు సైతం శిక్షణలో మమేకమయ్యారు.అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించే ఎమ్మెల్యేకు ఉండే అన్నిరకాల అవకాశాలను వినియోగించుకుని నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవచ్చునేది వివరించారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ గోశాలను నార్సింగి మున్సిపల్ చైర్మెన్ దార్గుపల్లి యాదగిరి సందర్శించారు.

## అయ్యప్పమాలధారణ భక్తులకు రూ.30వేల ఆర్థిక సహాయం

★పెద్దిరెడ్డిచెరువు తాండలో అయ్యప్ప మహాపడిపూజకు హాజరై ఆర్థిక సహాయం అందజేసిన జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): కడ్తాల్ మండలం కొంద్రిగానిబోడ్‌తాండ గ్రామపంచాయతి పరిధిలోని పెద్దిరెడ్డిచెర్వు తాండలో మంగళవారం అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి కడ్తాల్ జడ్‌పిటిసి , రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ వైస్ ఎంపిపి ఆనంద్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడులతో శబరికి తరలుతున్న మాలధారణ భక్తులకు తమవంతు సహాయంగా 30వేల రూపాయలను వారు అందజేశారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని సూచించారు. అయ్యప్ప, హనుమాన్ మాలలు వేసుకోవడం వల్ల దైవచింతన పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీను,సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, రైతు సమితి కోఆర్డినేటర్ వీరయ్య, నాయకులు, మాలధారణ భక్తులు గణేష్ , కిషన్, కోటియా, రమేష్, మునేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 18వ డివిజన్‌లో బీట్ రోడ్లను పరిశీలించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 12); 18వ డివిజన్ మెగా డ్రీమ్ సిటీలో బీట్ రోడ్లను పరిశీలించిన మేయర్. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ కార్పొరేటర్ బండారి మనోహర్ ఆధ్వర్యంలో మెగా డ్రీమ్ సిటీలో బీట్ రోడ్లను కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేనవత్ బాలు నాయక్, డి ఈ , ఏ ఇ లు కార్పొరేషన్ సిబ్బంది కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12) :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా సత్వరమే పరిష్కరించేందుకు యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పని చేయాలని కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం కార్పోరేసన్ పరిధిలోని ప్రధాన కార్యాలయంలో అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో వీధిదీపాల నిర్వాహణ, ఇంజనీరింగ్ పెండింగ్ పనులు చేపట్టాలన్నారు. సమస్యలు తలెత్తితే తనకు తెలియజేయాలని, పరిష్కారానికి చొరవ తీసుకుంటానన్నారు. అంతేకాకుండా మున్సిపల్ సిబ్బంది తమ విధుల్లో సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఈ రాజ్‌కుమార్, ఆర్ఓ నిర్మల, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, అధికారులు నవీన్‌పాల్గొన్నారు.

## త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహనకు

# అధికారులు సిద్దం కావాలి

### ★ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నాలుగు నియోజకవర్గాలలో శాసనసభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించిన అధికారులు అందరిని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అభినందనలు తెలిపారు. మునుముందు గ్రామ పంచాయతీ, యంపి, మున్సిపల్ ఎన్నికలను నిర్వహించవలసి ఉన్నందున ఇదే స్ఫూర్తితో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులను నిర్వహించాలని ఆకాంక్షించారు. గత రెండున్నర నెలలు ఎన్నికల విధులలో నిమగ్నమై ఉన్నందున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించలేక పోయామని, ఇప్పుడు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీవోలు, ఏపీఓలు, ఏపిఎంలతో నర్సరీల నిర్వహణ, పారిశుద్ధ్యం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ఈరోజు నుండి వారం రోజుల పాటు ప్రత్యేక కార్యచరణ చేపట్టి గ్రామాలలో పారిశుద్ధ్య పనులు, రోడ్ల పైన, రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం తొలగించాలన్నారు. అన్ని మండలాలలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ వార్డులలో మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా అన్ని ఆవాసాలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా త్రాగు నీటిని సరఫరా చేయాలని, వీధి దీపాలు వెలిగే విధంగా పూర్తి బాధ్యతతో పనులు చేపట్టాలన్నారు. హరితహారంలో భాగంగా నిర్వహిస్తున్న నర్సరీలన్నీ బాగుండాలని, అన్ని



నర్సరీలలో కేటాయించిన లక్ష్యానికి మూడింతలు ఎక్కువ మొత్తంలో మొక్కలు పెంచాలన్నారు. హరితహారంలో ఉపయోగపడే మంచి మొక్కలను పద్ధతి ప్రకారగా పెంచాలని సూచించారు. వర్షాకాలంలో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించేందుకు, పిచ్చి మొక్కలను తొలగించి సాసరింగ్ చేసి నీరు పోయాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలతో గడ్డి, పిచ్చి మొక్కలను 15 రోజులలో తొలగించాలని ఆదేశించారు.

గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. వీధి వ్యాపారులకు లక్ష్యం మేరకు రుణాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని మెప్మా అధికారిని ఆదేశించారు. ఆఫీసు సమయంలో నిర్లక్ష్యం వహించకుండా పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి అటెండెన్స్ యాప్ ను పక్కాగా అమలు చేయాలని అన్నారు. జిల్లా అధికారులందరూ ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, క్రింది స్థాయి సిబ్బందితో కూడా పనులు చేయించుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఎంతమంది సిబ్బంది విధులకు హాజరవుతున్నారు, ఎంతమంది గైర్ హాజరైనారు అటెండెన్స్ యాప్ ద్వారా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డి ఆర్ డి ఓ కృష్ణన్, డిప్యూటీ సీఈఓ సుభాషిని, డిపిఓ తరుణ్ కుమార్, మెప్మా పిడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌తో మాట్లాడుతున్న మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 12): హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పరామర్శించారు. మంగళవారం ఆసుపత్రిలో కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌తో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.



కీసరగుట్ట శ్రీ వాసవి నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు రాయల కృష్ణ మూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారులు కుమారులు రాయల భాస్కర్ గుప్త, రాయల పవన్ గుప్తా, రాయల శ్రవణ్ గుప్తలు కీసర అయ్యప్ప దేవాలయంకు విరాళంగా 2,01,000/-రూపాయలు విరాళంగా మంగళవారం అందజేశారు. ఈ మేరకు రాయల కుటుంబానికి ఎల్లవేళలా అయ్యప్ప ఆశీసులు ఉంటాయని కీసర శ్రీ అయ్యప్ప సేవాసమితి కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః

### శ్రీ జగదాంబ భవాని సేవాలాల్ మహారాజ్ మందిరంలో

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12)ః తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించినందున వెంకటాపూర్ తాండ శ్రీ జగదాంబ భవాని సేవాలాల్ మహారాజ్ మందిర ప్రాంగణంలో వికారాబాద్ జిల్లా శాసన సభ్యులకు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌కి శ్రీ నేనావత్ కిషన్ నాయక్ సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### శీతాకాల విడిదికి హైదరాబాద్ రానున్న

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఏర్పాట్లపై సమీక్షలో జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికై ఈనెల 18, న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయా శాఖల అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో డిసిపి శబరీష్ , అదనపు కలెక్టర్ విజయందర్ రెడ్డిలతో కలిసి జిల్లాలోని ఆయా శాఖల అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముందస్తు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... ఈనెల 18న, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికి హైదరాబాద్ కి రానున్నారని తెలిపారు. రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జిల్లాలోని హకీంపేట ఎయిర్పోర్టుకు ముందుగా చేరుకొంటారని అక్కడ నుంచి బొల్లారంకు రోడ్డు మార్గం ద్వారా వెళ్తారని కలెక్టర్ అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో హకీంపేట ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి శీతాకాల విడిదికి వస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే తిరిగి వెళ్ళే వరకు అప్రమత్తంగా ఉండాలని సమీక్ష సమావేశంలో కలెక్టర్ గౌతమ్, అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో డిసిపి శబరీష్, జిల్లా అదనపు కలెక్టర్ విజయందర్ రెడ్డి, తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీవోలు రాజేష్ కుమార్ శ్యామ్ ప్రకాశ్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న సన్నిధిలో పట్నం సునితా రెడ్డి

### ★ స్వామివారిని దర్శించుకున్న జడ్పి చైర్ పర్సన్



మల్లన్న సన్నిధిలో సునితా రెడ్డి, రినీష్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః

జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి మంగళవారం ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైల మల్లన్నను దర్శించుకున్నారు. కుమారుడు పట్నం రినీష్ రెడ్డి, కూతురు మనీషారెడ్డి, అల్లుడు హిమదీప్ రెడ్డి, వియ్యంకురాలు చాముండేశ్వరి, వారి బంధువులతో కలిసి వెళ్లిన సునితమ్మ స్వామివారి లింగస్పర్శ దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు జడ్పి చైర్ పర్సన్‌కు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## తుమ్మలను కలిసిన కొంతం అంజిరెడ్డి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 12): తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన తుమ్మల నాగేశ్వరరావును ఘట్‌కేసర్ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కొంతం అంజిరెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంజిరెడ్డితో పాటుగా జిల్లా కిసాన్ సంఘ్ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, సభ్యులు సురేందర్‌రెడ్డి, నర్సింహ్మరెడ్డి, శ్రీనివాసరాజు, ఎఫ్ఎస్‌సిఎస్ మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

# ఆమనగల్లులో గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 12 : గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ లో పనిచేస్తున్న జిడిఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ... దేశవ్యాప్తంగా జిడిఎస్ జె సి ఏ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం ఆమనగల్లు తంతి తపాలా కార్యాలయం పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి రవీందర్, విష్ణుమూర్తి మాట్లాడుతూ... 2016 లో గ్రామీణ తపాలా ఉద్యోగుల పని పరిస్థితులు వేతనాల పరిశీలన కోసం నియమించబడిన కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ అమలు పరచకుండా డిపార్టుమెంటు కేంద్ర ప్రభుత్వం కావాలని గ్రామీణ తపాలా ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ రకాల తపాలా సేవల తో పాటు ఆసరా పెన్షన్ డబ్బులు, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల కు డబ్బులు ఏఈపిఎస్ ద్వారా మినీ ఏటీఎం లా ప్రజల అవసరాలకు గ్రామీణ ప్రాంతాలలో డబ్బు లు అందజేస్తున్న తమను కేవలం 4 మరియు 5 గంటలే పనిచేస్తున్న ఉద్యోగులు గా గుర్తిస్తూ తమకు తీరని అన్యాయం చేస్తున్నారని వారన్నారు. జిడిఎస్ లకు 8గంటలపని, పెన్షన్ తో సహా అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కమిటీ రిపోర్ట్ లో సూచించిన విధంగా సీనియర్ జిడిఎస్ లకు 12, 24, 36 సంవత్సరాలకు సర్వీస్ కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ఆర్థికపరమైన ఉన్నతిని కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షలు గ్రాట్యూటి రూ. 5 లక్షల కు పెంచాలని....పెయిడ్ లీవ్స్ 180 రోజులకు దాచుకొని నగదుగా మార్చుకుని సౌకర్యం కల్పించాలని జిడిఎస్ వారి కుటుంబ మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని కమిటీ రిపోర్ట్ చేసిన విధంగా బంచింగ్ విధానాన్ని అమలు చేయాలని,ఎస్ ఎస్డీబిఎస్ కాంట్రిబ్యూషన్ 10% వార్త మరో 10 శాతం కాంట్రిబ్యూషన్ డిపార్ట్మెంట్ జమ చేసి తాత్కాలిక పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రెగ్యులర్ జిడిఎస్ సెలవు పెట్టినప్పుడు వర్క్ లోడ్ తో సంబంధం లేకుండా సబ్స్టిట్యూట్ ను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలని, ఇన్సెంటివ్ విధానాన్ని రద్దుచేసి అన్ని రకాల సేవింగ్ పథకాలను పనిభారంలోకి తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, రాజీవ రెడ్డి, మొగులమ్మ, రవిచంద్ర, యాదయ్య, జగన్, స్వామి, జహంగీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ....

## నోముల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12) : మండలంలోని నోముల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఒక్క రోజు ఉపాధ్యాయ వృత్తితో విద్యార్థులు ఎంతగానో అలరించారని ఆయన అన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రిగా విశాల్, జిల్లా కలెక్టరుగా పూజ, జిల్లా విద్యాధికారిగా జయశ్రీ, ఎంపీడీవోగా జాగృతి, మండల విద్యాధికారిగా విగ్నేష్, సర్పంచ్‌గా సింధులతిక, ఎస్ఎంసి చైర్మెన్‌గా పావని, వైష్ణవి ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలు నాయక్, నవనీత, విజయ్ కుమార్, బాల్‌రాజ్, ఐలయ్య, రజిని, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాహితానికి పాటుపడేందుకు దైవానుగ్రహం తోడైంది

▶▶ గట్టుపల్లి వీరాంజనేయస్వామికి మొక్కు చెల్లించుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ▶▶ గత నెలలో నామినేషన్‌కు ముందు ఎస్.బి.పల్లి సర్పంచ్, నాయకులతో స్వామివారికి పూజలు ▶▶ ప్రజాహితానికి పాటుపడాలన్న తన సంకల్పానికి దైవానుగ్రహం తోడైంది : ఎమ్మెల్యే వీర్లపల్లి





కొత్తూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): ప్రజాహితానికి పాటుపడాలన్న తన సంకల్పానికి దైవానుగ్రహం సిద్ధించిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గత నెలలో ఎస్.బి.పల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్ వీరాంజనేయుడి అనుగ్రహం గురించి తెలుపడంతో గట్టుపల్లి వీరాంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజల అనంతరం తన నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, స్వామివారి అనుగ్రహం, ప్రజలందరి అండదండలు సమకూరి తాను ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు తెలిపారు. కొత్తూర్ మండలం గట్టుపల్లి వీరాంజనేయస్వామి ఆలయాన్ని మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు. ఈసందర్భంగా ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు మామిడి సిద్ధార్థరెడ్డి తదితరులతో కలిసి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య వీరాంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గత నెల 8న తన నామినేషన్ దాఖలు చేసే ప్రక్రియలో భాగంగా ఉదయం గట్టుపల్లి వీరాంజనేయస్వామిని దర్శించుకొని వేదపండితుల ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన అనంతరం ఈరోజు వీరాంజనేయస్వామిని దర్శించుకోని మొక్కు చెల్లించుకోవడం ఎంతో సంతోషాన్ని కలగజేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగారం సురేష్‌గౌడ్, ఆకుల జ్ఞానేశ్వర్, అంజి యాదవ్, రూప్‌సింగ్, దేవేందర్ వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో కోడెను మొక్కు చెల్లించుకున్న రాజు గొల్లూరు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 12): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మొక్కుకున్న మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గొల్లూరు రాజు వేములవాడలో మొక్కు చెల్లించుకున్నారు. మంగళవారం వేములవాడ రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా అభిమాన నాయకురాలు సీతక్క మంత్రి పదవి చేపట్టడంతో కోడెను స్వామివారికి మొక్కు చెల్లించున్నారు.ఈ సందర్భంగా రాజు గొల్లూరు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలని భగవంతుని ప్రార్థించినట్లు రాజు వివరించారు.ఈ కార్ర్యమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్, రఘు,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లికి బాల్యమిత్రుల ఘనసత్కారం



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): నందిగామ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986 ఎస్సెస్సి బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు తమతో కలిసి విద్యాభ్యాసం గావించి శాసనసభ్యులుగా గెలుపొందిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వీర్లపల్లిని పూల మాలలు, శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లితో కలిసి పాఠశాల రోజులను వారు నెమరేసుకున్నారు. యేండ్ల కాలం తర్వాత బాల్య మిత్రులంతా ఒకే చోటికి చేరుకోవడంతో మిత్రు లంతా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ బాల్యమిత్రుడైన వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ ఎమ్మెల్యే కావడం గర్వంగా ఉందన్నారు. విద్యావంతుడు, మృదుస్వభావి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికి వారు ధన్యవాదాలు తెలిపారు. తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన వీర్లపల్లికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర్లపల్లి శంకర్ బాల్యమిత్రులు సట్టి వెంకట్ రెడ్డి, విట్టల్, ధార యాదయ్య, అబ్దుల్ గని, మల్లారెడ్డి, వినయ్‌కుమార్ గుప్త, లింగారెడ్డి, సి.రమేష్‌శర్మ, గడ్డమీద యాదయ్య, భాస్కరాచారి, షణ్ముఖచారి, జంగయ్యగౌడ్, షేక్ కలీం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానించిన వైద్య బృందం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 12 : కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హైదరాబాద్లోని ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో వైద్యాధికారి డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర, హెల్త్ కన్సెన్షన్ అధికారి తిరుపతిరెడ్డి, సూపర్వైజర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ వేణు, శేఖర్ తదితరులు ఉన్నారు.

# మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

★ మహిళ సాధికారత కేంద్రం సమన్వయకర్త ప్రియాంక





షామిర్ పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః మహిళల పై జరుగుతున్న హింసను అరికట్టాలని మహిళ సాధికారత కేంద్రం సమన్వయ కర్త ప్రియాంక అన్నారు. మంగళవారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం.కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో ని మూడు చింతల పల్లి మండలంలోని కొల్తూరు గ్రామంలో మహిళా సాధికారత కేంద్రం బాలికల పాఠశాలలో మరియు అంగన్వాడీ కేంద్రంలో మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని సాధికారత కేంద్రం సమన్వయ కర్త ప్రియాంక పాల్గొని మహిళలను ఉద్దేశించి అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బాలికలకు తమ హక్కుల గురించి వివరించారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వ యకర్త ప్రియాంక, జెండర్ స్పెషల్ లిస్ట్ వాసవి, సవిత ఫైనాన్సి యల్ లీటరసీ స్పెషలిస్ట్ శ్రావణి అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికలకు మెన్స్ టవల్ హైజీనిక్, బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టాలు, పొక్సో చట్టం, చైల్డ్ లైస్, సఖి సెంటర్, హెల్ప్ లైన్ నంబర్ 100,181,1098,14567 లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అతిధి గా కొల్తూరు గ్రామ సర్పంచ్ నల్ల శిల్ప, మహిళా సాధికారత బృంద సభ్యులతో పాటు పాఠశాల అధ్యాపక బృందం, అంగన్వాడీ సూపెర్వైజర్స్, టీచర్స్ పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### - మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి



కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 12) : అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్న లక్ష్యం అని మాజీ పార్లమెంట్ సభ్యులు, మేడ్చల్ మల్కాజిగిరి జిలా ఇన్‌చార్జ్ డాక్టర్ మల్లు రవి అన్నారు. పోచారం మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, తన అనుచరులతో మంగళవారం మల్లు రవి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే ప్రజా సంక్షేమసాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసువచ్చిన ఆరు గ్యారంటీలతో విపక్షాల ప్రజా ప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, భవిష్యత్తులో పెద్ద ఎత్తున చేరికలకు ఇది ప్రరంభం అని అన్నారు. అనంతరం బాలగోని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే ప్రజా పాలన సాధ్యమని, ఆరుగ్యారంటీల అమలు తీరుతోనే తను సొంత గూటికి చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు యు.వెంకటేష్, నాయకులు శశి మోహన్, రాజేంద్ర నాయక్, జిహెచ్ ఓదేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న జాబ్ మళా

★ జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12)ః నిరుద్యోగ యువకులకు ఈనేల 14 గురువారం నాడు ఉదయము 10:30 గం. లకు జాబ్ మేళా ను నిర్వహిస్తున్న ట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము ప్రభుత్వ ఐ.టి.ఐ. క్యాంపస్,శుబాష్ నగర్ కాలనీ, వికారాబాదు నందు 200 ఉద్యోగముల కొరకు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేసేందుకు యువకులు మాత్రమే జాబ్ మేళలో పాల్గొనాలన్నారు. "10వ తరగతి/ ఇంటర్ మరియు డిగ్రీ" అర్హతతో పాటు 18-35 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రములో పని చేయాల్సి ఉంటుందన్నారు. నెలకు రూ. 20000-30000 జీతం చెల్లించడం జరుగుతుందని, ప్రైవేటు పరిశ్రమల యజమాన్యము వారు తమ పరిశ్రమలకు అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళ ద్వారా ఎన్నుకొందురని తెలిపారు.ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు శ్రీ మియా సాబ్ 9676047444కు సంప్రదించవచ్చును. అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలన్నారు.

## 15న దివ్యాంగులకు ఆటల పోటీలు

★ జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12)ః మహిళ, పిల్లలు వికలాంగులు మరియు వయోవృద్ధుల శాఖ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరిం చుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం లో భాగంగా డిసెంబర్ 15 తారీకు ఉదయం 9 గంటలకు స్థానిక బ్లాక్ గ్రౌండ్ వికారాబాద్ నందు దివ్యాంగులకు ఆటల పోటీల కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు నిర్వహించు ఆటల పోటీ లు పరుగు పందెం, షార్ట్ పుట్, చెస్ క్యారమ్స్ జావలిన్ త్రో మొదలైనవి నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, సమస్త దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయగలరని జిల్లా సంక్షే మ అధికారిని ఆ ప్రకటనలో తెలిపారు.

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహను కలిసిన డిఎం - హెచ్ఓ డా.రఘు నాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్ 12)ః

వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:రఘు నాథ స్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్ లోని రాజ్ భవన్ దిల్ కుశా అతిధి గృహంలో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రి దామోదర రాజ నర్సింహను డిఎం - హెచ్ ఓ డాక్టర్:రఘునాథ స్వామి కలిసి అభినందనలు తెలిపి, పుష్ప గుచ్చాలు అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.

## ప్రతిభా వంతులైన క్రైస్తవ వ్యక్తులకు సత్కారం

### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి



వికారాబాద్ జిల్లా ప్రతనిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12)ః క్రిస్మస్ పండుగ 2023 సందర్భంగా నిర్వహించే క్రిస్మస్ సంబరాలలో వివిధ రంగాలైన సామజిక రంగం,విద్యారంగం, వైద్య రంగం, సాహిత్యం, కళారంగం మరియు క్రీడా రంగాలలో ఉత్తమ సేవ /ప్రతిభ కనబరిచిన ప్రతిభా వంతులైన క్రైస్తవ వ్యక్తులను మరియు సంస్థలను తెలంగాణా ప్రభుత్వం సత్కరించనుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకొరకు తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ(మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్ వారు తెలిపిన రంగాలలో 30 సంవత్సరాలకు పైబడి ఉత్తమ సేవ /ప్రతిభ కనబరచిన వ్యక్తులు /సంస్థల నుండి నామినేషన్లు స్వీకరిస్తుందని తెలిపారు.నామినేషన్ ఫారాలు మేనేజింగ్ డైరెక్టర్ ,తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ(మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన,హైదరాబాద్ నందు గల కార్యాలయం నుండి వ్యక్తిగతంగా గాని లేదా ఠీఠీఠీ.టఛిఝఝజఛి.జీ వెబ్ సైట్ నుండి గాని డౌన్లోడ్ చేసుకొని గాని పొందవచ్చు అని తెలిపారు. పూర్తి చేసిన నామినేషన్ పత్రాలను సంబంధిత జిల్లా మైనారిటీ సంక్షేమా అధికారి కార్యాలయంలో ఈనెల 13 నుండి 15 వరకు అందజేయాలన్నారు. ఇతర వివరముల కొరకు 040-2339106 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

## తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లు

- ఎమ్మెల్యేకు విషెస్ చెప్పిన వి.ఓ.ఏ.లు
- ఏ బ్లాక్ ప్రెసిడెంట్, లొంక నర్సింహులు అధ్వర్యంలో సన్మానం చేసిన వీ.ఓ.ఏలు



ఎమ్మెల్యేను కలిసిన వీఓఏలు

తాండూరు మేజర్ న్యూస్ ( డిసెంబర్ 12)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మంగళవారం నాడు తాండూరులోని ఎమ్మెల్యే నివాసంలో పెద్దే ముల్ మండలంకు చెందిన విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లు (వీ.ఓ.ఏ.)లు కలిశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన తాండూరు ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంక నర్సింహులు అధ్వర్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పి సన్మానం చేశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన వారిలో పెద్దెముల మండలం విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌ల సంఘం అధ్యక్షులు భాగ్య లక్ష్మిఅనంతయ్య, కృష్ణయ్యతొ పాటు హన్మపుర్ గ్రామ వీ. ఓ. ఏ. లొంక రాములు, శివకుమార్ ( రెగొండి) నగేశ్, అంజన్ కుమార్, సురేష్, రమేష్, నాగలక్ష్మి, గౌరమ్మ, నగేష్ మోతదితరులు పాల్గోన్నారు.

## కొర్రెములకి బస్సులను పెంచాలంటూ వినతి



ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాగరాజు తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 12) :

ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామానికి ఆర్‌టిసి బస్సులను పునరుద్ధరించాలని మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు ఆధ్వర్యంలో గ్రామ నాయకులు మంగళవారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి, చెంగిచెర్ల డిపో మేనేజ ర్‌కు వినతి పత్రం అందించారు. కొర్రెముల గ్రామానికి ఉదయం మూడు బస్సు ట్రిప్పులు, సాయంత్రం మూడు ట్రిప్పులు నడుపుతున్నారని, గ్రామం నుండి కోటీకి బస్సులు లేక పోవడం మిగతా సమయంలో బస్సులు లేక పోవడం తో గ్రామస్తులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినతి ప్రతంలో పేర్కొన్నారు. గతంలో నడిపిన విధంగా ఉప్పల్ డిపో, చెంగిచెర్ల డిపోల నుండి బస్సులను నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అద్యక్షుడు గ్యార రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్రి ఆనంద్, ప్రధాన కార్యదర్శి పోలగోని రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రం కోసం ఆనాడే కేవి రంగారెడ్డి ఉద్యమం

**-పట్టుదలకు మరోపేరు కొండా వెంకటరంగారెడ్డి -చట్టసభల్లో ఉండి ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో రంగాల్లో చట్టాలు**

**-మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి -చేవెళ్లలో కొండా వెంకట రంగారెడ్డి జయంతి వేడుకలు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 12) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొండ వెంకటరంగారెడ్డి ఆనాడే ఉద్యమించి నిధులు, నియామకాల కోసం కొట్లాడరని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని షాబాద్ చౌరస్తాలోని డిప్యూటి మాజీ సీఎం కొండా వెంకట రంగారెడ్డి 133వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పట్టుదలకు మరోపేరు కొండా వెంకట రంగారెడ్డి అని, రాజకీయాల్లో ఆయనది ప్రత్యేక స్థానం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాడే ఉద్యమించారన్నారు. అసమాన నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి అని, చిన్నతనం నుంచే చదువు మీద ఆసక్తితో ఎంతో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగారన్నారు. న్యాయవాధిగా, మానవతా విలువలు కలిగిన పాలకుడిగా, ప్రజా నాయకుడిగా ప్రజలకు దగ్గరయ్యారన్నారు. రెవెన్యూ మంత్రిగా ఎన్నో విప్లవాత్మక భూసంస్కరణలు తీసుకువచ్చిన నేత రంగారెడ్డి అన్నారు. కౌలుదారుల హక్కుల చట్టాన్ని రూపొందించి, భూమికోసం జరిగిన పోరాటాల్లో దున్నేవాడికే భూమి అనే గొప్ప నినిదాన్ని నిజం చేసిన వ్యక్తి అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాల కోసం ఆహర్నిశలు శ్రమించేవారని తెలిపారు. తనను ఎంత మంది వ్యతిరేకించిన ప్రజల కోసం నమ్మిన సిద్ధాంతాలను ఎన్నడూ వదిలేయలేదన్నారు. బాలికలకు విద్యను అందుబాటులోకి తీసుకువస్తే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందని బలంగా నమ్మిన వ్యక్తి అన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలను, మహిళా కళాశాలలను స్థాపించి విద్యారంగాన్ని ఎంతో అభివృద్ధి చేసి ఎన్నో కుటుంబాల్లో విద్యా వెలుగులు నింపిన దూరదృష్టి గల నాయకుడు అన్నారు. ఆయన స్థాపించిన ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలు, కళాశాలలో ఇప్పటికి మన పిల్లలు చదువుకుంటున్నారన్నారు. పల్లెటూర్ల నుంచి చదువుకోవడానికి హైదరాబాద్‌కు వచ్చే విద్యార్థినుల కోసం వసతి గృహాన్ని ఏర్పాటు చేసిన ముందుచూపు కలిగిన వ్యక్తి కొండా వెంకట రంగారెడ్డి అన్నారు.



చట్టసభల్లో ఉండి ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో రంగాల్లో చట్టాలు....

ప్రజల కేంద్రంగా నడిచే రాజకీయాలు ఉండాలని, అదే ప్రజాస్వామ్యానికి అసలైన నిర్వచనం అని అన్నారు. ప్రజల కోసం చట్టసభల్లో ఉండి ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో రంగాల్లో చట్టాలను రూపొందిన రాజనీతిజ్ఞుడు రంగారెడ్డి అన్నారు. ప్రభుత్వానికి, నిజాం రాజుకు కూడా వ్యతిరేకంగా ఎన్నో చట్టాలను బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం తీసుకువచ్చిన దైర్యవంతుడు రంగారెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్‌రత్నం, సీనియర్‌నాయకుడు కొండా రాందేవ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ అల్లవాడ శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల పట్టణ అధ్యక్షులు గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, బీర్ల నరసింహ, కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పత్తి సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, భీంరెడ్డి, ఎర్రవల్లి ఆశోక్, అభిలాష్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మధుకర్, మహేందర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, నరసింహ, భీమేందర్‌రెడ్డి, శంకర్‌పల్లి రాములు, అత్తెల్లి జగదీశ్వర్‌రెడ్డి, నల్ల నవీన్, శేఖర్‌రెడ్డి, జయసింహా, దామోదర్‌చారి, వడ్డే గణేష్ తదితరులు ఉన్నారు.

# అధికారులు ఓటరు జాబితాలను పకడ్బందీగా రూపొందించాలి

**-18యేండ్లలోపు వారికి కూడ ఓటుహక్కుతో పాటు మరణించినవారి పేర్ల తొలగింపు సక్రమంగా జరుగలేదు**

**-స్థానిక ఎన్నికల నేపద్యంలో అధికారులు ఓటరు జాబితాలను పకడ్బందీగా రూపొందించాలి**

**-జనరల్‌బాడీ సమావేశంలో కొల్కులపల్లి ఎంపిటిసి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తయారుచేసిన ఓటరు జాబితాల్లో అధికారుల పర్యవేక్షణ కొరవడి మండలంలోని చాల గ్రామాలలో ఓటరు లిస్టులు తప్పుల తడకగా రూపొందించినట్లు కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కొన్ని గ్రామాలలో 18యేండ్లకు తక్కువ వయస్సున్నవారికి కొత్తగా ఓటుహక్కు కల్పించగా మరికొన్ని గ్రామాల ఓటరు జాబితాల్లో మరణించినవారి పేర్ల తొలగింపు సక్రమంగా జరుగలేదని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వైస్ ఎంపిపి కొర్ర శంకర్‌నాయక్, ఎంపిటిసిలు భట్టు కిషన్‌రెడ్డి, కొత్త పాండుగౌడ్, ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, నేనావత్ భారతీగోపినాయక్, గ్యార వెంకటయ్య, పాలకూర్ల నారమ్మలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖల మండలస్థాయి, డివిజనల్ స్థాయిల అధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపిటిసి సభ్యులు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించడంతో పాటు అనర్హులను తొలగించేలా సం బంధి తశాఖల అధికా రులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా మండలంలో నెలకొన్న కొన్ని ప్రధాన సమస్యలను పలువురు సభ్యులు లేవనెత్తారు. అదే విధంగా సర్వసభ్య సమావేశానికి రావాల్సిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయారని, త్వరలోనే ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి మండల సమస్యలపై కూలంకుశంగా చర్చిద్దామని ఎంపిపి పద్మారెడ్డి తెలుపడంతో కేవలం గంటన్నరలోపే సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. ఈ సమావేశంలో సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, పులికంటి లక్ష్మయ్య, అంబల్ల జంగయ్య, అందుగుల జయలక్ష్మిరాజు, పోలె కళయాదయ్య, బొజ్జ రామేశ్వర్‌రెడ్డి, కసిరెడ్డి యాదిరెడ్డి, వసురాంనాయక్, హన్మానాయక్, పి.ఆర్ డివిజనల్ ఇంజనీర్ యాదగిరి, ఆర్‌డబ్లుఎస్ డి.ఇ.ఇ మోహన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు నిరంజన్‌రావు, డాక్టర్ గ్యార శేఖర్, గౌతం, గాలి శ్రీనివాస్, సూర్యవంశీ, రవితేజ, వేజన్న, చంద్రకాంత్ , సాయిధీరజ్ పాల్గొన్నారు.



# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన బీఆర్‌ఎస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12) : వట్టినాగులపల్లిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కౌన్సిలర్ అభ్యర్థి బీ.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. వట్టినాగులపల్లిలో 100 ఫీట్ల రోడ్డులో భాగంగా నిర్మిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చొరవ చూపడం జరుగుతుందన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చొరవ చూపుతానని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పి.రాజు, ఉపాధ్యక్షులు బక్కని సాయి, పి.బెంజిమెన్, బీ.విక్కీ, ఎం.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిభావాలు, దైవచింతనలతో మానసిక ప్రశాంతత

**– మాడ్గుల మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్‌రెడ్డి**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): భక్తిభావాలు, దైవచింతనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాడ్గుల మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికను పెంపొందించేందుకు భక్తిభావాలను అలవర్చుకోవాలని కోరారు. కార్తీక మాస ముగింపును పురస్కరించుకొని మంగళవారం మాడ్గుల మండల కేంద్రంలోని చింతల ఆంజనేయస్వామి ఆలయాన్ని కుటుంబీకులతో పాటు మాడ్గుల ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, స్థానిక నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ సునితాకొండల్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ సమాజంలో చెడును నియంత్రించి మంచిని పెంచేందుకు దైవచింతన ఏకైక మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్యగౌడ్, కొనపురం రాజు, నూనె పర్వతాలు, కోనపురం రమేష్, ఈరమళ్ళ శివ, బంగారం బావాండ్లపల్లి నర్సింహ్మ, అన్నెపాక మహేష్, పల్లె ఈదమయ్య, పులికంటి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చర్యలు

● ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదే.. ● మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః జిల్లాలోని ప్రభుత్వ భూములు కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని ఈ విషయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాలుగా సహకారం ఉంటుందని, ఎక్కడ కూ డా ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, ఆర్డీవోలు, జిల్లాలోని ఆయా మండలాల తహశీల్దార్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఇతరుల స్వాధీనంలో ఉన్నట్లయితే వెంటనే నోటీసులు జారీ చేసి వాటిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయి అనే వివరాలను తెలుసుకొని వాటిని ఎవరైనా కబ్జా చేసినట్లయితే వెంటనే పోలీసు బలగాలతో సంబంధిత ప్రదేశంలో ప్రభుత్వ భూమి అని సూచించేలా బోర్డుతో పాటు కంచె ఏర్పాటు చేయాల్సిందిగా కలెక్టర్ గౌతమ్ తహశీల్దార్లకు సూచించారు. ఈ విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని ఇబ్బందులు తలెత్తకుండా ముందుస్తుగా కబ్జాలో ఉన్న వారికి సమాచారం అందించడంతో పాటు పోలీసు బలగాలతో అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ గౌతమ్ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టర్ గౌతమ్ తహశీల్దార్లు, అధికారులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడ కబ్జాకు గురైనా వాటిని ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ అధికారులతో ప్రతి పదిహేను రోజులకోసారి అన్ని విషయాలపై సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయా మండలాల తహశీల్దార్లు, అధికారులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి తీసుకురాగా... అందుకు సంబంధించిన విషయాలపై సానుకూలంగా స్పందించి వారి ఇబ్బందులు, సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఈ విషయంలో వారికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు ప్రభుత్వంసూచనలు పాటిస్తూ తమ విధులు సక్రమంగా నిర్వహించి భూములు ఆక్రమించకుండా చూడాలని సమావేశంలో కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు రాజేష్ కుమార్ శ్యామ్ ప్రకాశ్, జిల్లాలోని తహశీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన వివిధ శాఖల అధికారులు

★ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెప్పిన అదికారులు



ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన వివిధ శాఖల అధికారులు

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మంగళవారం నాడు తాండూరు డివిజన్ పరిధిలో ని వివిధ శాఖల అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. పట్టణంలోని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నివాసంలో అదికారులు కలిశారు వివిధ శాఖలకు చెందిన అదికారులు తమ తమ హోదాలు తెలుపుతూ పరిచయాలు చేసుకొని శుభాకాంక్షలు చెప్పారు. పంచాయత్ రాజ్, ఇరిగేషన్, మైనింగ్, ఆర్ అండ్ బి,తొ పాటు వివిధ పోలీస్ స్టేషన్ లకు చెందిన ఎస్ ఐ లు కలిసి విషెస్ చెప్పారు. అధికారులతో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలు దారసింగ్, మురళీ కృష్ణ గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్, అజయ్ ప్రసాద్, లొంక నర్సింహులు, బాల్ రెడ్డి, ఉత్తమ చంద్, తదితరులు ఉన్నారు.

# సేవే ధ్యేయంగా రాజమాత ఫౌండేషన్ కృషి – చైర్మన్ ఉదయ్ కుమార్ రెడ్డి



ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్ (డిసెంబర్ 12) : సేవే ధ్యేయంగా శ్రీ రాజమాత ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజగూడ వికలాంగుల కాలనీలో మంగళవారం వికలాంగులకు, వృద్దులకు, ఒంటరి మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నగరంలోని వీధులలో ఉండే అనా థాలకు, వృద్దులకు రోగులకు నిత్యం అన్న దాన కార్యక్రమం నిర్వ హించడంతో పాటు వివిధ అవసరతలతో ఉన్న నిరు పేదలకు అండగా నిలుస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ మనోజ్ రెడ్డి, సభ్యులు సామ్రాట్ బొల్లం, వేణు మాదవ్ జవ్వాజి తదితరులు పాల్గొన్నారు.

# 4 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించండి

జిల్లా కలెక్టర్కు విన్నతి పత్రం అందజేసిన ఉద్యోగులు



కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

వికారాబాద్ రూరల్,మేజర్న్యూస్ (డిసెంబర్ 12)ః రెవెన్యూ శాఖ విఆర్ఎలుగా విధులు నిర్వహించి ఇతర శాఖలకు ప్రమోషన్ పొందిన ఉద్యోగులకు 4 నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి విఆర్ఎ లో పని చేసిన ప్రమోషన్ పొందిన ఉద్యోగులు కలిసి విన్నతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ...విఆర్ఏ వ్యవస్థ నుంచి వెళ్లి ఇతర శాఖలో పని చేస్తున్న ఉద్యోగులకు 4 నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. దూరం నుంచి వచ్చి విధులు నిర్వహించేందుకు రవాణా ఖర్చులకు సైతం ఇబ్బందిగా ఉన్నట్లు వారు బాధపడ్డారు. ఉద్యోగ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.సరోజ, అంజిలప్ప, శ్రీను, లవకుమార్, నర్సమ్మ, శిరీష, సరిత, అంజి,కృష్ణ తదితరులు ఉన్నారు.

# సమస్యలను పరిష్కరించండి



ఘట్కేసర్, మేజర్న్యూస్(డిసెంబర్, 12): మండలంలోని అవుశాపూర్లో ఎంపిపి ఏనుగు సుదర్శన్రెడ్డి మంగళవారం గుడ్మార్నింగ్-ఘట్కేసర్ పేరుతో స్థానిక సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్రెడ్డి, ఎంపిఓ నందకిషోర్, ఏఈ శ్రీనివాస్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సునీతతో కలిసి వీధుల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను గుర్తించిన ఆయన వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

# ఇకపై కూడా ప్రజలందరికి అందుబాటులో ఉంటాం



వికారాబాద్ రూరల్, మేజర్న్యూస్(డిసెంబర్ 12)ః వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో, కోట్ పల్లి మండల సమన్వయ కమిటీతో సమావేశం నిర్వహించారు. ప్రతిపక్షంలో కూడా ప్రజలందరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. పార్టీ నాయకులు ఎవ్వరు కూడా అధైర్య పడొద్దన్నారు.

# ఘనంగా శరత్ తేజ రెడ్డి జన్మదిన వేడుకలు

హాజరైన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



పెద్దెముల్,మేజర్న్యూస్ (డిసెంబర్ 12)ః పెద్యేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో పెద్యేముల్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎస్.నారాయణ్ రెడ్డి కుమారుని, జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై శరత్ తేజ రెడ్డితో స్వయంగా కేకే కట్ చేయించి, ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్, మహిపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రాధా కృష్ణ రెడ్డి ,గ్రామ యువకులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కీసర,మేజర్ న్యూస్:నాగారం మున్సిపల్ పరిధిలో 7వ వార్డులో చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్ అద్వర్యంలో సాయి నివాస్ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజి పనులకు శంకుస్థాపన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ మేరకు 10 లక్షల మున్సిపల్ నిదులతో జరిగిన కార్యక్రమంలో కాలనీవాసులు జావిద్, మహేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులతో ఎన్నికల్లో గెలిచేందుకు

# కాంగ్రెస్ నాయకుల కుట్ర

★ బీజేపి జిల్లా అధ్యక్షులు సధానంద్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపి జిల్లా అధ్యక్షులు షధానంద్ రెడ్డి.

వికారాబాద్ రూరల్,మేజర్న్యూస్ (డిసెంబర్ 12)ః కాంగ్రెస్ పార్టీ డబ్బులతో ఎన్నికలు గెలిచేందుకు కుట్రలు చేస్తుందని అందుకు నిదర్శనం ఝార్ఖాండ్ రాష్ట్రంలో రాజసభ ఎంపీ దీరజ్ సాహో వద్ద దొరికిన అక్రమ డబ్బేనని బీజేపి జిల్లా అధ్యక్షులు సధానందా రెడ్డి తెలిపారు. మంగళవారం బీజేపి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వందల కోట్ల డబ్బులు ఐటి దాడుల్లో పట్టుబడడం జరిగిందని కోట్ల ఆస్తి పత్రాలు లభించాయన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బులు పెంచేందుకు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ డబ్బులను దాచిందన్నారు. ప్రజలు ఆలోచించాలని కాంగ్రెస్ డబ్బులను రాజకీయం చేస్తుందన్నారు. తెలంగాణలో శాసన సభ ఎన్నికల్లో బీజేపికి ఓటింగ్ శాతం పెరిగిందని ఎంపి ఎన్నికల్లో బీజేపి విజయం సాదించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండుగౌడ్, నరోత్తం రెడ్డి, శంకర్, బస్వలింగం, లక్ష్మారెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో మొదలైన పంచాయతీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

- ఎన్నికల్లో పోటీకి యువత ఆసక్తి
- కాంగ్రెస్ బీఆర్ఎస్ పట్టుకు యత్నం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః శాసన సభ ఎన్నికల్లో ముగియడం నియోజకవర్గంలో నాయకత్వం మార్పు జరగడం మండల స్థాయిలో అధికారులు పంచాయతీ ఎన్నికలకు సమాయత్తం కావడం ఎన్నికకు అధికారులు వేగం పెంచడంతో రాబోయే కొద్దీ రోజుల్లో గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుంది. దీంతో పల్లెల్లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. గ్రామాల్లో ఎక్కడ పదిమంది కలిసిన ఇదే చర్చ జరుగుతుంది. గతంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి వారి ప్రవర్తన గురించి విస్తృతంగా చర్చించుకోవడం విశేషం. గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిలబడి నాయకులు అప్పుడే తమ అనుచరులు బంధువులు శ్రేయోభిలాషుల వద్ద తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. కొడంగల్ నియోజకవర్గ దౌల్తాబాద్ మండలం 31 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత ఐదు సంవత్సరాలుగా గెలిచిన అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్న పార్టీ అభ్యర్థులే మెజారి స్థానాల్లో సర్పంచ్ ఎంపీటీసీలు గెలుపొందారు. ఇక్కడ మండలంలో ఈమారు అధికార కాంగ్రెస్ వి.బిఆర్ఎస్ పార్టీల యువకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మండలంలోని మెజార్టీ పంచాయతీల్లో యువకులు సర్పంచ్ స్థానానికి పోటీపడుతున్నారు. గ్రామాల్లో రిజర్వేషన్లు గతంలోవి కొనసాగిస్తారా లేదా మళ్లీ కొనసాగిస్తారా రిజర్వేషన్లు వస్తాయా గ్రామాల్లో ఉత్కంఠ



కొనసాగుతుంది. పాత రిజర్వేషన్లు ఉంటే గతంలో బిఆర్ఎస్ నుండి కొనసాగుతున్న సర్పంచ్‌లు మళ్ళీ ఒక మారు తమ అదృష్టాన్ని పక్షించుకోవడాని కి సిద్ధం అవుతున్నారు. కొడంగల్ నియోజకవర్గం లో ఈసారి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం ముఖ్యమంత్రి కావడం కాంగ్రెస్ కార్యకర్తలు ఈసారి ఎలాగైనా గ్రామపంచాయతీ ఎలక్షన్‌లో గెలుస్తారని ధీమాలో ఉన్నారు. ఏది ఏమైనా పంచాయతీ ఎన్నికల వాతావరణం అప్పుడే పల్లెల్లో మొదలైంది.



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12) : తెలంగాణ రాష్ట్రమంత్రిగా నూతన ంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకం గా కలిసిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ ముద్దం రాము, హిమాయత్‌సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు తదితరులు.

# ప్రజల సహకారంతో నేరాల నియంత్రణ

### శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 12 : ప్రజల సహకారంతోనే నేరాలను నియంత్రించవచ్చునని శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేరాల నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడే 30 సిసి కెమెరాలకు సంబంధించిన కమాండ్ కంట్రోల్ ను షాద్నగర్ ఏసిపి రంగస్వామి, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆమనగల్లు పోలీస్ స్టేషన్లో నేరాలు అదుపులోనే ఉన్నాయని అన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలని సూచించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ కలిసికట్టుగా పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన వారందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను డిసిపి తనిఖీ చేశారు. ఆమనగల్లు మండల కేంద్రంలో ఏసీపీ కార్యాలయం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని స్థల సమస్య కారణంగా ఆలస్యం అవుతుందన్నారు. సుమారుగా 2 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంటే తాను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి త్వరలోనే ఏసీపీ కార్యాలయాన్ని అన్ని హంగులతో కట్టే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు బాల్ రెడ్డి, యాదయ్య పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృదేవోభవ అనాధాశ్రమానికి బియ్యం గోధుమ రవ్వ అందజేత







బాలాపూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్12); నాదర్గుల్ మాతృదేవోభవ అనాధ ఆశ్రమ సిబ్బందికి ఆర్థిక సహాయం మూడు లక్షల ధాన్యం అందజేత.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్లో ఉన్న మాతృ దేవోభవ ఆశ్రమానికి ఆంధ్ర ప్రదేశ్ నంద్యాల బనగానపల్లి గ్రామం మాజీ సర్పం చ్ బిసి రాజారెడ్డి తల్లిదండ్రులు శ్రీ.. శే.. బీసీ లక్ష్మమ్మ, గుర్రెడ్డి తల్లిదండ్రు ల జ్ఞాపకార్థం, 120 మంది నివాసం ఉంటున్న మాతృదేవోభవ అనాధాశ్రమా నికి దాదాపు మూడు లక్షల రూపాయలు విలువ చేసే బియ్యం గోధుమ రవ్వ మంగళ వారం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి మాట్లాడు తూ... ఆశ్రమం గురించి తెలుసుకొని అపార్థు లకు సహాయ సహకారాలు అందించిన బీసీ రాజారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజారెడ్డి మాట్లాడుతూ.. ఎంతమంది మానసిక వికలాంగులకు చేర దీస్తూ వారికి కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్న ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి నీ కొనియాడుతూ భవిష్యత్తులో కూడా ఆశ్రమానికి తన వంతు సహాయాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమ సిబ్బంది, రాజారెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'వేతన వెతలు'

### పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందించాలని తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న జూనియర్, రికార్డు అసిస్టెంట్‌లు, ఓఎస్‌లు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 12): జీవో నెం.81, 85 ద్వారా గత ప్రభుత్వం వీఆర్‌ఏలను జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, ఓఎస్‌లుగా పదోన్నతులతో నియామకమైన ఉద్యోగులకు 5 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వాపోయారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.విజయ్‌కుమార్‌కు కొడంగల్ మండల జూనియర్ అసిస్టెంట్‌లు, రికార్డు అసిస్టెంట్‌లు, ఓఎస్‌లు వినతి పత్రం అందించారు. గత 5 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం సమ్మె కాలంలో 3 నెలలు వేతనాలను కోల్పోయామని తెలిపారు. ఇటీవలే ఎన్నికల విధుల్లో చిత్తశుద్ధితో రాత్రిపగలు పని చేసి ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో సహకరించామని తెలిపారు. వేతనాలు అందించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారి అవస్థలు పడాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. ఇప్పటికైనా తమకు ఎంప్లాయి ఐడీలు, పెండింగ్ వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆర్కతల గ్రామానికి ఆర్టీసీ బస్సు వేయండి

- సంబంధిత శాఖ అధికారులకు విజ్ఞప్తి...!!
- బస్సు లేక సుమారు 5 కిలోమీటర్లు మా గ్రామస్థులం నడుస్తున్నాం
- ఆర్కతల సర్పంచ్ వడ్డె రాములు

నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః ఆర్కతల గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం పునరుద్ధరిం చాలని ఆర్టీసీ శాఖ అధికారులకు సర్పంచ్ వడ్డె రాములు విజ్ఞప్తి చేశారు. మంగ ళవారం ఆయన క్రైమ్ మిర్రర్ దినపత్రికతో మాట్లాడుతూ వికారా బాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఆర్కతల గ్రామా నికి 2015 సంవత్సరంలో ఆర్టీసీ బస్సు వచ్చేదని అది కొన్ని నెలలు మాత్రమే అధికారులు నడిపించి ఆపి వేయడం జరిగిందన్నారు.



అర్ధన్తరంగా బస్సును ఆపేయడంతో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం లేక ఆర్కతల గ్రామం నుండి నవాబుపేట్ గేట్ వరకు, మోమిన్ పేట్ వెళ్లాలంటే ఎన్కతల గ్రామం వరకు ఎటు వెళ్లాలన్న సుమారు 5 కిలోమీటర్లు నడవల్సిన పరిస్థితి ఉందని చెప్పారు.బస్సు సౌకర్యం లేకపోవ డంతో ఇంటర్, డిగ్రీ విద్యా ర్థులు విద్యాభ్యాసానికి దూరమ వ్వాల్సిన పరిస్థితి దాపురి ంచిందన్నారు. గ్రామం నుండి ఉద్యోగులు, విద్యార్థులు, ఉపాధికోసం గ్రామ ప్రజలు పట్టణా లకు వెళ్లలే క రవాణాసౌకర్యం లేక ఎంతోమంది గ్రామాన్ని విడిచి పట్టణాలలో ఉండాల్సి వస్తుందని తెలిపారు.బస్సు సౌకర్యం లేని ఆర్కతల గ్రామ మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఉచిత ప్రయాణ సౌకర్య మహాలక్ష్మి పథకం అందని ద్రాక్షల మారిం దని అన్నారు.సంబంధిత శాఖ అధికారులు చొరవ చూపి ఆర్కతల గ్రామానికి ఆర్టీసీ బస్సు వేసి విద్యార్థుల, గ్రామస్తుల,మహిళలకు రవాణా సౌక ర్యం కల్పిం చాలని గ్రామ సర్పంచ్ వడ్డె రాములు పేర్కొన్నారు.

# క్విజ్ పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి ప్రశాంస పత్రం అందుకుంటున్న విద్యార్థి కిరణ్

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 12): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా బంటారం మండల కేంద్రంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కొడంగల్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. వివిధ పోటీల్లో 16 గురుకుల పాఠశాలలకు చెందిన మొత్తం 350 మంది విద్యార్థులు పాల్గొనగా కొడంగల్ గురుకుల పాఠశాలకు చెందిన కిందిగేరి కిరణ్‌కుమార్ క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించగా వంశీకృష్ణ ద్వితీయ బహుమతి, హిందీ వకృత్వ పోటీల్లో వరుణ్ సందేశ్ ప్రథమ బహుమతి సాధించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ శారద, వెంకటేశ్, కొడంగల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు.

# ఆమనగల్లులో గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 12 : గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ లో పనిచేస్తున్న జిడిఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ... దేశవ్యాప్తంగా జిడిఎస్ జె సి ఏ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం ఆమనగల్లు తంతి తపాలా కార్యాలయం పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి రవీందర్, విష్ణుమూర్తి మాట్లాడుతూ... 2016 లో గ్రామీణ తపాలా ఉద్యోగుల పని పరిస్థితులు వేతనాల పరిశీలన కోసం నియమించబడిన కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ అమలు పరచకుండా డిపార్టుమెంటు కేంద్ర ప్రభుత్వం కావాలని గ్రామీణ తపాలా ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ రకాల తపాలా సేవల తో పాటు ఆసరా పెన్షన్ డబ్బులు, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల కు డబ్బులు ఏఈపిఎస్ ద్వారా మినీ ఏటీఎం లా ప్రజల అవసరాలకు గ్రామీణ ప్రాంతాలలో డబ్బు లు అందజేస్తున్న తమను కేవలం 4 మరియు 5 గంటలే పనిచేస్తున్న ఉద్యోగులు గా గుర్తిస్తూ తమకు తీరని అన్యాయం చేస్తున్నారని వారన్నారు. జిడిఎస్ లకు 8గంటలపని, పెన్షన్ తో సహా అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కమిటీ రిపోర్ట్ లో సూచించిన విధంగా సీనియర్ జిడిఎస్ లకు 12, 24, 36 సంవత్సరాలకు సర్వీస్ కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ఆర్థికపరమైన ఉన్నతిని కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షలు గ్రాట్యూటి రూ. 5 లక్షల కు పెంచాలని....పెయిడ్ లీవ్స్ 180 రోజులకు దాచుకొని నగదుగా మార్చుకుని సౌకర్యం కల్పించాలని జిడిఎస్ వారి కుటుంబ మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని కమిటీ రిపోర్ట్ చేసిన విధంగా బంచింగ్ విధానాన్ని అమలు చేయాలని,ఎస్ ఎస్డీబిఎస్ కాంట్రిబ్యూషన్ 10% వార్త మరో 10 శాతం కాంట్రిబ్యూషన్ డిపార్ట్మెంట్ జమ చేసి తాత్కాలిక పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రెగ్యులర్ జిడిఎస్ సెలవు పెట్టినప్పుడు వర్క్ లోడ్ తో సంబంధం లేకుండా సబ్స్టిట్యూట్ ను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలని, ఇన్సెంటివ్ విధానాన్ని రద్దుచేసి అన్ని రకాల సేవింగ్ పథకాలను పనిభారంలోకి తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, రాజీవ రెడ్డి, మొగులమ్మ, రవిచంద్ర, యాదయ్య, జగన్, స్వామి, జహంగీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాహితానికి పాటుపడేందుకు దైవానుగ్రహం తోడైంది

- గట్టుపల్లి వీరాంజనేయస్వామికి మొక్కు చెల్లించుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- గత నెలలో నామినేషన్‌కు ముందు ఎస్.బి.పల్లి సర్పంచ్, నాయకులతో స్వామివారికి పూజలు
- ప్రజాహితానికి పాటుపడాలన్న తన సంకల్పానికి దైవానుగ్రహం తోడైంది : ఎమ్మెల్యే వీర్లపల్లి





కొత్తూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): ప్రజాహితానికి పాటుపడాలన్న తన సంకల్పానికి దైవానుగ్రహం సిద్ధించిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.గత నెలలో ఎస్.బి.పల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్ వీరాంజనేయుడి అనుగ్రహం గురించి తెలుపడంతో గట్టుపల్లి వీరాంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజల అనంతరం తన నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, స్వామివారి అనుగ్రహం, ప్రజలందరి అండదండలు సమకూరి తాను ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు తెలిపారు. కొత్తూర్ మండలం గట్టుపల్లి వీరాంజనేయస్వామి ఆలయాన్ని మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు. ఈసందర్భంగా ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు మామిడి సిద్ధార్థరెడ్డి తదితరులతో కలిసి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య వీరాంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గత నెల 8న తన నామినేషన్ దాఖలు చేసే ప్రక్రియలో భాగంగా ఉదయం గట్టుపల్లి వీరాంజనేయస్వామిని దర్శించుకొని వేదపండితుల ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన అనంతరం ఈరోజు వీరాంజనేయస్వామిని దర్శించుకోని మొక్కు చెల్లించుకోవడం ఎంతో సంతోషాన్ని కలగజేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగారం సురేష్‌గౌడ్, ఆకుల జ్ఞానేశ్వర్, అంజి యాదవ్, రూప్‌సింగ్, దేవేందర్ వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లికి బాల్యమిత్రుల ఘనసత్కారం



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): నందిగామ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986 ఎస్సెస్సి బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు తమతో కలిసి విద్యాభ్యాసం గావించి శాసనసభ్యులుగా గెలుపొందిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వీర్లపల్లిని పూల మాలలు, శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లితో కలిసి పాఠశాల రోజులను వారు నెమరేసుకున్నారు. యేండ్ల కాలం తర్వాత బాల్య మిత్రులంతా ఒకే చోటికి చేరుకోవడంతో మిత్రు లంతా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ బాల్యమిత్రుడైన వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ ఎమ్మెల్యే కావడం గర్వంగా ఉందన్నారు. విద్యావంతుడు, మృదుస్వభావి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికి వారు ధన్యవాదాలు తెలిపారు. తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన వీర్లపల్లికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర్లపల్లి శంకర్ బాల్యమిత్రులు సట్టి వెంకట్ రెడ్డి, విట్టల్, ధార యాదయ్య, అబ్దుల్ గని, మల్లారెడ్డి, వినయ్‌కుమార్ గుప్త, లింగారెడ్డి, సి.రమేష్‌శర్మ, గడ్డమీద యాదయ్య, భాస్కరాచారి, షణ్ముఖచారి, జంగయ్యగౌడ్, షేక్ కలీం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ రూ. 180 మిలియన్ విలువైన కొత్త ఆర్డర్ పొందింది

Integra
Essentia Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్, డిసెంబర్ 12: లైఫ్ ఎసెన్షియల్స్ వ్యాపారంలో నిమగ్నమైన ప్రముఖ ప్లేయర్ ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్, ప్రీమియం రైస్ను సరఫరా చేసినందుకు గాను రూ. 180 మిలియన్ల మరో కొత్త ఆర్డర్ను అందుకుంది, తద్వారా కన్సాలిడేటెడ్ ఆర్డర్ బుక్ను రూ. 300 మిలియన్లకు తీసుకువెళ్లి, అది ప్రస్తుత సంవత్సరంలో పూర్తవుతుంది. ప్రస్తుత ఆర్డర్ బుక్, సోర్సింగ్ మరియు సరఫరాల ప్రణాళికను కలిగి ఉన్న కంపెనీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏడాది ప్రాతిపదికన సుమారు 25% మొత్తం వృా ఎద్ధిని సాధిస్తోంది. ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో నిర్దేశించబడిన ఆదాయ లక్ష్యాలను అధిగమించి ముందుకు దూసుకుపోతోంది, నిత్యం పెరుగుతున్న జీవన అవసరాల డిమాండ్లో పొందుపరిచిన విపరీతమైన వ్యాపార సామర్థ్యాన్ని పొందేందుకు వివిధ వ్యూహాత్మక ఏకీకరణ/కొనుగోళ్లను అన్వేషిస్తూ ఘాతాంక వృాఎద్ధిని నమోదు చేస్తోంది. అనేక రకాల జీవిత అవసరాలు మరియు జీవనశైలి ఉత్పత్తులు, విస్తృా ఎత శ్రేణి బల్క్ మరియు స్పెషాలిటీ మెటీరియల్స్ మరియు సేవలను ఉత్పత్తి చేయడం మరియు మార్కెటింగ్ చేయడం. లైఫ్ ఎసెన్షియల్స్ అంటే ఆహారం (వ్యవసాయ ఉత్పత్తులు), దుస్తులు (వస్త్రాలు మరియు గార్మెంట్స్), మౌలిక సదుపాయాలు (నిర్మాణం మరియు మౌలిక సదుపాయాల అభివృాఎద్ధికి సంబంధించిన మెటీరియల్స్ మరియు సేవలు) మరియు శక్తి (మెటీరియల్స్, ప్రొడక్ట్స్ అండ్ సర్వీసెస్ ఫర్ ఎనర్జీ) వ్యాపారంలో నిమగ్నమై ఉంది. పరికరాలు మరియు ప్రాజెక్టు) మరియు ఆధునిక జీవితాన్ని కొనసాగించడానికి అవసరమైన మరిన్ని ఉత్పత్తులు మరియు సేవలు. వారి అందుబాటులో ఉన్న వనరులను అన్వేషించడం, ఉపయోగించడం ద్వారా సమాజం, దేశం మరియు ప్రపంచ అవసరాలకు సేవ చేయడానికి, తుది వినియోగదారులకు కనీస ఖర్చుతో పంపిణీ చేయడానికి, కంపెనీ ఫుడ్ ఎసెన్షియల్స్లో గణనీయమైన పెట్టుబ డులు పెడుతోంది మరియు ఆహార పరిశ్రమలో అగ్రగామిగా నిలవడంపై దృాఎష్టి సారించింది. ఆహార అవసరాలు మరియు ఇతర వ్యాపారాలతో పాటు, కంపెనీ ప్రస్తుతం దేశం యొక్క మౌలిక సదుపాయాల అవసరాల కోసం బల్క్ మరియు స్పెషాలిటీ మెటీరియల్స్ మరియు సేవలను సరఫరా చేయడంపై దృాఎష్టి పెడుతోంది.

# అయోధ్య శ్రీరామ జన్మభూమి క్షేత్రం ట్రస్ట్ అధ్యక్షులు మహంత్ నృత్య గోపాల్‌దాస్‌ను దర్శించుకున్న స్వామి కమలేష్ మహరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అయోధ్యలోని శ్రీరామ మందిర జన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్ట్ అధ్యక్షులు మహంత్ నృత్య గోపాల్‌దాస్,ఉత్తరాదికారి కమల్‌నాయన్‌దాస్ స్వామి,ట్రస్ట్ మంత్రి చంపత్ రాయ్ శిష్య గణ్యంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో అఖిల్ భారత్ హిందూ మహాసభ జాతీయ కార్యదర్శి,తిరుమల తిరుపతి దేవస్థానం,హిందూ ధర్మ ప్రచారక్ ,బోర్డు సభ్యులు స్వామి కమలేష్ మహరాజ్‌కూడ పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ....

## నోముల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12) : మండలంలోని నోముల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఒక్క రోజు ఉపాధ్యాయ వృత్తితో విద్యార్థులు ఎంతగానో అలరించారని ఆయన అన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రిగా విశాల్, జిల్లా కలెక్టరుగా పూజ, జిల్లా విద్యాధికారిగా జయశ్రీ, ఎంపీడీవోగా జాగృతి, మండల విద్యాధికారిగా విగ్నేష్, సర్పంచ్‌గా సింధులతిక, ఎస్ఎంసి చైర్మెన్‌గా పావని, వైష్ణవి ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలు నాయక్, నవనీత, విజయ్ కుమార్, బాల్‌రాజ్, ఐలయ్య, రజిని, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన బుగ్గ జాతర .. పోటెత్తిన భక్తులు

## జాతర ఉత్సవాల విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి







మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12) : మండలంలోని ఆరుట్ల గ్రామ సమీపంలోని బుగ్గతండాలో గత 15 రోజులుగా సాగుతున్న బుగ్గజాతర ఉత్సవాలు మంగళవారం ముగిసింది. చివరి రోజు కూడా భక్తులతో జాతర పరిసరాలు కోలాహలంగా మారాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి బుగ్గ రామలింగేశ్వరునికి మొక్కులు సమర్పించారు. గత 15 రోజుల పాటు జరిగిన జాతరలో వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన భక్తులు పుణ్యస్నానాలను ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు, శివలింగం, తులసికోట వద్ద మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సమేతంగా వనభోజనాలతో ఆనందంగా గడిపారు. 15 రోజులుగా జాతర ఉత్సవాల విజయవంతానికి కృషి చేసిన వివిధ శాఖల అధికారులకు, పారిశుద్ధ్య కార్మికులకు, భక్తులకు సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

★ బుగ్గ రామలింగేశ్వరుడిని దర్శించుకున్న నిట్టు జగదీష్ :

గత 15 రోజులుగా కొనసాగుతున్న బుగ్గజాతర ఉత్సవాలు మంగళవారంతో ముగియడంతో చివరి రోజు బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీష్ బుగ్గ రామలింగేశ్వరుడిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ జాతర ఉత్సవ నిర్వాహకులు ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, వార్డు సభ్యులు వెంకటేష్ లు నిట్టు జగదీష్ ను శాలువతో సత్కరించారు. ఆయన వెంట బీఆర్ఎస్వీ గ్రామశాఖ అధ్యక్షులు పొన్నాల శ్రీకాంత్, బాబులు, రావుల కృష్ణ తదితరులు ఉన్నారు.

# లెక్కింపు ముగిసిన...పార్లమెంట్ ఎన్నికల వరకు భద్రత..

## స్ట్రాంగ్ రూంల్లో ఈవీఎంలు రాజేంద్రనగర్ తహసిల్దార్ పి.వేణుగోపాల్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 12):శాసనసభ ఎన్నికల క్రతువు ముగిసింది.. అయినప్పటికీ ఎన్నికల్లో అభ్యర్థుల భవితవ్యం తేల్చిన ఈవీఎంలను మాత్రం పటిష్ఠ భద్రత నడుమ రంగారెడ్డి జిల్లా ఏడు నియోజకవర్గాలకు సంబంధించి రాజేంద్రనగర్ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలోని ప్రత్యేక స్ట్రాంగ్‌రూంలలో భద్రపరిచారు..జిల్లాకు సంబంధించిన 3200 ఈవీఎంతో పాటు వీవీప్యాట్లు, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు,వీవీప్యాట్లలోని స్లిప్పులు, మాక్‌పోలింగ్ ధ్రువపత్రాలు,పీఓ డైరీ, టెండర్ బ్యాలెట్ పేపర్ తదితర ఎన్నికల సామగ్రిని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆయా రిటర్నింగ్ అధికారులు స్ట్రాంగ్‌రూంలో భద్రపర్చి సీల్ చేసిన విషయం తెలిసిందే..ఎన్నికలు ముగిశాక ఈవీఎంలను ఏం చేస్తారు.? వాటిని ఎక్కడ భద్రపరుస్తారు? అనే అంశాలపై అందరికి ఆసక్తి ఉంటుంది.. ఫిర్యాదుల తక్షణ పరిష్కారానికి..ఓట్ల లెక్కింపు ముగిసిన తర్వాత గెలిచిన అభ్యర్థిపై పరాజితులు ఎప్పుడైనా ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది. ఓట్ల లెక్కింపు సమయంలో ఏవైనా అవకతవకలు జరిగాయని వారు న్యాయ స్థానాలను ఆశ్రయించొచ్చు.ఇలాంటి సందర్భాల్లో ఈవీఎం కంట్రోల్ యూనిట్లలో నిక్షిప్తమైన ఓట్లను మళ్లీ లెక్కించాలని కోర్టు ఆదేశించొచ్చు..అలాంటప్పుడు ఏ నియోజకవర్గంలో ఫిర్యాదు అందితే దానికి సంబంధించిన కంట్రోల్ యూనిట్లలో ఓట్లను తక్షణమే లెక్కించడానికి వీలుగా అధికారులు ఈవీఎంలను భద్రపరుస్తారు. పటిష్ఠ నిఘా ఏర్పాటు..ఈవీఎంల భద్రతకు ఎన్నికల సంఘం స్ట్రాంగ్‌రూంల వద్ద పటిష్ఠ నిఘా ఏర్పాటు చేస్తుంది. నిరంతరం సీసీ కెమెరాలతో పాటు కేంద్ర బలగాలు పర్యవేక్షిస్తారు. వాటిని తిరిగి ఎన్నికల సంఘం అధికారులకు అప్పజెప్పే వరకు జిల్లా ఎన్నికల అధికారులు బాధ్యత వహిస్తారు. స్ట్రాంగ్‌రూంలలో నియోజకవర్గాల వారీగా ఎన్నికల సామగ్రిని భద్రపరుస్తారు. 45 రోజుల తర్వాత..ఎన్నికల ఫలితాలు వెల్లడించిన తర్వాత 45 రోజుల పాటు జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఈవీఎంలకు భద్రత కల్పిస్తారని రాజేంద్రనగర్ తహసిల్దార్ పి.వేణుగోపాల్ తెలిపారు.అనంతరం వాటిని ఎన్నికల సంఘానికి అప్పజెప్పి గోదాములకు తరలిస్తారు.అక్కడ వాటిని పార్లమెంట్ ఎన్నికల వరకు భద్రపరుస్తారు.అనంతరం ఎన్నికల సంఘం నియమించిన ఇంజినీర్లు వచ్చి వాటిలోని డాటాను తొలగించి అవసరాన్ని బట్టి దేశంలో ఎక్కడైనా ఎన్నికలు జరిగితే అక్కడికి తీసుకెళ్లి ఉపయోగిస్తారు..హోరాహోరీగా తలపడినప్పుడు.. అభ్యర్థుల మధ్య ఎన్నిక పోటాపోటీగా జరిగినప్పుడు గోదాముల్లో భద్రపర్చిన ఈవీఎంల కంట్రోల్ యూనిట్లు కీలకమ వుతాయి. అతి తక్కువ ఓట్లతో ఓడిన అభ్యర్థులు ఎప్పుడైనా ఓట్లను మళ్లీ లెక్కించాలని కోర్టులకు వెళ్లవచ్చు. అందుకే ఈవీఎంలను ఇలా భద్రపరుస్తుంటారు.

# గర్భాశయంలో ఫైబ్రాయిడ్లు (కణితులు) ఉన్నాయా? - వాటిపై మనం ఏం తెలుసుకోవాలి?

హైదరాబాద్, మేజర్ న్యూస్;1. ఫైబ్రా యిడ్లు (కణితులు) అంటే ఏమిటి? ఫైబ్రా యిడ్లు (కణితులు) సర్వ సాధారణంగా ఏర్పడతాయి. గర్భా శయంలో ఉండే కండరాలు, ఫైబర్‌ల (మెత్తని పదార్థం)తో ఏర్పడే క్యాన్సర్ కాని కణితులు లేదా గడ్డలను ఫైబ్రా యిడ్స్ అంటారు. ఇవి గర్భాశయం లేదా అదనవు గర్భాశయ ప్రదేశాలలో ఏర్పడతాయి. బఠాని గింజ నుంచి పుచ్చకాయ పరిమాణం వరకు ఉంటాయి. ఒక మిల్లీమీటర్ నుంచి 20 సెంటీమీటర్ల కంటే తక్కువ పరిమాణంలో ఉంటాయి. గర్భాశయం గోడలో లేదా గర్భాశయం ఉపరితలం పై లేదా గర్భాశయ కుహరం లోపల, ఉప శ్లేష్మంలో ఉండవచ్చు.2. ఫైబ్రాయిడ్లు (కణితులు) ఎంత సాధారణమైనవి?40 నుంచి 60 శాతం స్త్రీలలో 20 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సులో కనిపిస్తాయి. సహజంగా ఇవి సాధారణమైనప్పటికీ 20 ఏళ్ల ముందు లేదా తరువాత వయస్సు గల వారిలో కూడా ఇవి ఏర్పడవచ్చు. 3. ఫైబ్రాయిడ్ (కణితులు) ఏర్పడటానికి కారణాలు ఏమిటి?జన్యుపరమైన లేదా హార్మోన్ల లోపం వల్ల ఏర్పడవచ్చు. 4. ఫైబ్రాయిడ్లు (కణితులు) ఉంటే ఏమి జరుగుతుంది?చాలా వరకు ఏ లక్షణాలు ఉండవు. నిరంతర పర్యవేక్షణ ఉంటే సరిపోతుంది. చికిత్స అవసరం లేదు. అయితే, వీటి లక్షణాలు, పరిమాణం, ప్రదేశంపై ఆధారపడి ఉంటాయి. వీటి వల్ల పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావం కలగడం, నొప్పి, పొత్తి కడుపులో నొప్పి లేదా కడుపు ఉబ్బరంగా ఉండటం, మూత్రంలో మంట వంటి లక్షణాలు ఉంటాయి. మలబద్ధకం, సంభోగం సమయంలో నొప్పి, యోని డిశ్చార్జ్, కాన్పులో ఇబ్బంది తదితర ఉంటాయి. 5. ఫైబ్రాయిడ్స్ (కణితులు) పరిణామాలు ఏమిటి?రక్తహీనత లేదా ఒత్తిడి కారణంగా లేదా మూత్ర నాళంపై ఒత్తిడి కారణంగా కలుగుతుంది. ప్రాణాంతకం అయ్యే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా రుతుకక్రమం ఆగిన మహిళల్లో ఫైబ్రాయిడ్ల పెరుగుదల వేగంగా ఉంటే అనుమానించాలి. 6. ఫైబ్రాయిడ్స్ (కణితులు) తమంతట తాముగా అదృశ్యమౌతాయా?లేదు. కానీ కొన్నిసార్లు హార్మోన్లు తగ్గడం వల్ల రుతు క్రమం ఆగిన తర్వాత పరిమాణం తగ్గిపోతుంది.7. అవి పరిమాణం, సంఖ్యా పరంగా పెరుగుతాయా?అవును, కొంత వ్యవధిలో చాలా నెమ్మదిగా ఫైబ్రాయిడ్లు ఉంటాయి. 8. గర్భధారణకు ఆటంకం కలిగిస్తాయా? గర్భాశయంలోని వాటి స్థానం, హార్మోన్ల మార్పుల కారణంగా అవి గర్భధారణకు ఆటంకం కలిగిస్తాయి.

# తేనే టీగల పెంపకం వల్ల మంచి లాబాలు..

## వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ప్రారంభమైన తేనెటీగలపై శిక్షణ కార్యక్రమం..



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 12):అఖిల భారత సకశేరుకాల చీడల యాజమాన్యం ఆధ్వర్యంలో నేషనల్ బీ కీపింగ్ , హనీ మిషన్లో భాగంగా ఆసక్తి గల రైతులకు,యువతకు శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ డా.యం.వెంకట రమణ ముఖ్య అతిధిగా హాజరై వ్యవసాయంలో తేనే టిగాల పాత్ర వాటి సంరక్షణపై వివరించారు.తర్వాతఈ శిక్షణలో వున్నా రైతులకు తేనే టీగల పెంపకాన్ని వ్యాపార దృక్పధంతో చేస్కోవడం వల్ల మంచి లాబాలు గడించ వచ్చున్నారు.యూనివర్సిటీహెడ్ – కీటక విభాగం డా.యస్.జె.రహేమాన్ మాట్లాడుతూ....వ్యవసాయంతో పాటు తేనే టీగాల పెంపకం చేపట్టి అధిక దిగుబడులు ఉండాలని సూచించారు.ప్రధాన శాస్త్రవేత – హెడ్.వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...తేనే టీగలు , పంటలలో పర పరాగా సంపర్కం చేయడంలో ఉపయోగ పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో డా.సి.వి.సమీర్ కుమార్ , సీనియర్ ప్రొఫెసర్ , హెడ్–బ్రీడింగ్,డా.వి. సునీత,శాస్త్రవేత ఇతర సిబ్బంది, రాష్ట్రములోని వివిధ జిల్లాల నుండి వచ్చిన 25 మంది రైతులు,యువత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన మాదాసి కురుమ సంఘం నేతలు

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మాదాసి కురుమ సంఘం నేతలు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం తాలూకా అధ్యక్షులు వితలయ్య ఆధ్వర్యంలో పలువురు పెద్ద సంఖ్యలో వచ్చి సత్కరించారు. మాదాసి కురుమలకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నత్తి శివరాములు, శ్రీనివాసులు, ఎమ్మె సత్తయ్య, బండ వెంకటేష్, గుడిపల్లి భీరప్ప, గొరిగె అర్జున్, బండల లక్ష్మయ్య, శ్రీనివాసులు, మోత్కులగూడెం జట్ట శంకరయ్య, నర్సింహులు, అంగిరెల్లి నర్సింహులు, ముట్పూర్ నర్సింహులు, శ్రీశైలం, రంగయ్య, రాములు, తైద పర్వతాలు, పత్తి యాదగిరి, మల్లేష్, యాదయ్య, రవికుమార్, మల్లేష్, యాదయ్య, అంజయ్య, ప్రశాంత్, శ్రీను, కె.యాదయ్య, రవీందర్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల విగ్రహాలను చోరీ చేసిన దుండగులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్11):పవిత్రంగా పూజించే అమ్మ వార్ల విగ్రహాలను సైతం దొంగతనాలు చేస్తున్న దుండగులు,ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలోని పోతరాజు దేవాలయ ఆవరణలో మంగళవారం జరిగింది. వివరాల ప్రకారం.బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలోని పోతరాజు దేవాలయ ఆవరణలో ఉన్న ముగ్గురు అమ్మవార్ల విగ్రహాలను గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు.ఆలయ ఆవరణలో లక్ష్మీదేవి ఆలయం,మైసమ్మ ఆలయం, దుర్గాభవాని అమ్మవార్లకు సంబంధించిన చిన్న ఆలయాలు ఉన్నాయి. ఆయా ఆలయాలలో ముగ్గురు అమ్మవార్ల పంచలోహ విగ్రహాలను ప్రతిష్టించారు. గుర్తుతెలియని వ్యక్తి గేటు దూకి ఆలయంలో ఉన్న ముగ్గురు అమ్మవారు విగ్రహాలను చోరీ చేశాడు. సిఐఎస్ఎఫ్ గేట్ ఎదురుగా ఉన్న ఆలయంలో కూడా ఓ యువకుడు గంట చోరీ చేస్తూ పట్టుబడ్డాడు. చిల్లర దొంగ ఆయన ఆ యువకుడే ఈ విగ్రహాల చోరీకి పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం.ఈ సంఘటనపై పహాడీ షరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.